బాధ్యతల స్వీకరణ


రామ్మోహన్

చాదర్‌ఘాట్: మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత మూగ బధిరుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా రామ్మోహన్ శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో 12 సంవత్సరాలు ఇదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన అనుభవం ఉందని రాష్ట్రంలోనే ఈ పాఠశాల ఉత్తీర్ణత శాతం మొదటి స్థానంలో ఉందన్నారు. ఇక్కడి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

నిధుల మంజూరుకు వినతి



సైదాబాద్: డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి జోనల్ కమిషనర్‌ను కోరారు. ఇటీవల జెడ్సీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించి డివిజన్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాలకు డివిజన్‌లో పలు కాలనీలు బస్తీల్లో అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయని నూతన రహదారుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

కమిషనర్‌కు వినతి

నాగోలు: కొత్తపేట్ డివిజన్ మూసీ పరీవాహక ప్రాంతం కావడంతో లోతట్టు ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హైడ్రా ఎమర్జెన్సీ సిబ్బంది సంఖ్య పెంచాలని కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ కలిసి వినతిపత్రం అందజేశారు. వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకొని కొత్తపేట్ డివిజపై యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్‌లో పలు కాలనీల రోడ్లు పూర్తిగా పాడైపోయి ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే నూతన సీసీ, బీటీ రోడ్ల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నాగోలు: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు అన్నారు. శుక్రవారం నాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పల్ మండల పరిధిలోని 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లత, శిరీష, నర్సింహులు, శ్రీలత, సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి రాజశ్రీ, పీఆర్‌టీయూ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో భాగస్వాములవ్వాలి



నాగోలు: నేరాలను అరికట్టేందుకు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్ అన్న భావనతో నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని ఎల్‌బీ నగర్ ఏసీపీ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావం పెంపు కోసం, ప్రజలకు భద్రతా భావాన్ని పెంపొందించడానికి, నేరాలను తగ్గించడానికి విజిబుల్ పోలీసింగ్ ఎంతో తోడ్పడతాయన్నారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలియజేయడం ద్వారా నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నివారించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ప్రతి వీధిలో సీసీ టీవీలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇన్‌స్పెక్టర్ మక్బుల్ జానీ, ఎస్‌ఐ రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్లాట్ల పేరుతో డబ్బులు వసూలు

ఒకరి రిమాండ్

నాగోలు: ప్లాట్లను అమ్మే ముసుగులో డబ్బులు వసూలు చేసి ప్లాట్లు ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న కంపెనీ ఎండీని ఎల్‌బీనగర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సాగర్ రింగ్‌రోడ్ సమీపంలో దుమావత్ శ్రీకాంత్ కొంత మందితో కలిసి కృతికా ఇన్‌ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఓ ప్రాంతంలో అపార్ట్‌మెంట్ నిర్మాణం చేస్తున్నామని సెల్లార్ తవ్వకం పనులు నడుస్తున్నాయని కొన్ని రోజుల్లో జీహెచ్ఎంసీ అనుమతులు వస్తాయని చెప్పి ఉప్పల్ చెందిన ఓ వ్యక్తి వద్ద అపార్ట్‌మెంట్‌లో 1202 చదరపు అడుగుల ఫ్లాట్ కోసం రూ. 38.46 లక్షలు తీసుకున్నారు. అతనితో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన అనేక మంది వద్ద ప్లాట్లు ఇస్తామని డబ్బులు కాజేసి తప్పించుకుని తిరుగుతున్నారు. బాధితుల ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పరారీలో దుమావత్ శ్రీకాంత్‌ను రిమాండ్‌కు తరలించారు.

గుంతలమయం.. ప్రమాదకరం

ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారులతోపాటు కాలనీలలోని అంతర్గత రోడ్లు చాలా చోట్ల గుంతలమయంగా మారాయి. దీంతో ఆ దారులలో వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిసినప్పుడు నీరు గుంతల్లో నిలుస్తుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

– వనస్థలిపురం


కోసుకుపోయిన వనస్థలి హిల్స్ కాలనీకి వెళ్లేదారి


రైతుబజార్‌కు వెళ్లేదారిలో ఏర్పడిన గుంతలు


ద్వారకానగర్‌లో గుంతలమయంగా రోడ్డు

వరద సమస్య పరిష్కారానికి మరో కాలువ నిర్మాణం


వరద కాలువ వద్ద మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


హైడ్రా సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్: బంజారా కాలనీ వరద సమస్యను పరిష్కరించేందుకు గతంలో వరద కాలువను నిర్మించామని, శ్మశాన వాటిక వైపు నుంచి వచ్చే వరదను తప్పించేందుకు మరో డ్రైన్ లైన్ నిర్మిస్తామని త్వరలోనే పనులు మొదలు పెడతామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం కురిసిన వర్షాలకు సమీపంలోని శ్మశాన వాటిక ప్రాంతంలో వరద నీరు చేరినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం బంజారా కాలనీలో పర్యటించారు. శ్మశాన వాటిక ప్రాంతంలో చేరిన వరద నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని శ్మశాన వాటిక ప్రహరీని ఒక చోట కూల్చి వేసి తాత్కాలికంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా నిర్మించే డ్రైన్ లైన్ పూర్తయితే బస్‌డిపో, కోర్టు, పద్మావతి కాలనీలకు వరద ముంపు సమస్య తీరుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట శ్రీధర్‌గౌడ్, బాస్కర్ సాగర్, మధు ముదిరాజ్, హేము నాయక్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

☛ ఇంజాపూర్ వైపు నుంచి మునుగనూరు శివారు మీదుగా బంజారా కాలనీ వైపు వస్తున్న వరద కాలువను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హైడ్రా సిబ్బందితో కలిసి పరిశీలించారు. తక్షణ చర్యగా శ్మశాన వాటిక వద్ద వరద నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని హైడ్రా సిబ్బందిని కోరారు.

స్పెషల్ టీచర్లను నియమించాలి

చాదర్‌ఘాట్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్లను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు వెంకట్, ప్రధాన కార్యదర్శి అడివయ్య, కోశాధికారి వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు శశికళతో కూడిన ప్రతినిధి బృందం శుక్రవారం వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్యకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైకల్యం కలిగిన విద్యార్థుల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా సమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వైకల్యం ఉన్న విద్యార్థులను గుర్తించి వారి ప్రత్యేక అవసరాలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో అలాంటి విద్యార్థులకు స్పెషల్ టీచర్లను నియమించడం లేదని అన్నారు. తమ వినతిపై చైర్మన్ వీరయ్య, డైరెక్టర్ శైలజ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న ఎన్‌పీఆర్‌డీ ప్రతినిధి బృందం

ఆర్టీసీ 'యాత్రాదానం'

చైతన్యపురి: టీజీఎస్ ఆర్టీసీ వినూత్నంగా యాత్రాదానం అనే సేవా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్–2 డిపో మేనేజర్ కృష్ణమూర్తి తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రత్యేకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు ఉచిత విహారయాత్రకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దాతలు, కార్పొరేట్ సంస్థలు, ప్రజాప్రతినిధులు, విరాళాల ద్వారా యాత్రాదానం భాగస్వాములు కావచ్చన్నారు. విరాళాల ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరి, డీలక్స్ బస్సులు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. విరాళాలు ఇవ్వాలనుకునే 9959226249, 9346559649 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ప్రజల ఇబ్బందులను తొలగించాలి


రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి


చెత్త, చెదారాన్ని తొలగిస్తున్న దృశ్యం

మన్సూరాబాద్: వర్షం కారణంగా ఇబ్బందులు పడుతున్న లోతట్టు ప్రాంతాల కాలనీలవాసుల సమస్యలు పరిష్కరించాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. డివిజన్ పరిధి ఆగమయ్యనగర్‌కాలనీలో శుక్రవారం ఆయన పర్యటించి మాట్లాడారు. ఆగమయ్యనగర్ కాలనీలోని వర్షపు నీటితో పాటు, మట్టి, ఇసుక కొట్టుకు రావటంతో కాలనీ బురదమయంగా మారిందన్నారు. కేఎల్ఎం పక్కనుంచి జరుగుతున్న భూగర్భ వరదకాలువ నీరు పెద్ద చెరువులోకి చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మన్సూరాబాద్ పెద్దచెరువులో మురుగు చేరకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

వర్షం నీరు నిలిస్తే సమాచారం ఇవ్వండి..

ఎల్‌బీనగర్: వరద ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా కాలనీల్లో వర్షపు నీరు ఎప్పటికప్పుడు ముందుకు పారేలా చర్యలు తీసుకుంటున్నామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పలు కాలనీలలో నిలిచిన నీటితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం అందుకున్న ఆయన శుక్రవారం అధికారులతో కలిసి కాలనీల్లో పర్యటించారు. వరద నీటికి అడ్డుగా ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలలో ఎక్కడ వర్షం నీరు ఆగిన తనకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. మరింత భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉండడంతో ప్రజలు అత్యవసరం ఉంటేనే బయటకు వెళ్లాలనా న్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిరివెన్నెల, భవ్యరెడ్డి, కార్తీక్, నాయకులు రాజుగౌడ్, నరేష్‌యాదవ్, వెంకటేశ్, సుధాకర్, రాము, శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.19, వంకాయ రూ.23, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.16, క్యారెట్ రూ.37, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.20, గోకరకాయ రూ.45, దోసకాయ రూ.18, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.50, చామగడ్డ రూ.23, మునగ రూ.45, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.23, కీర రూ.18, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.57. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

సమస్యల పరిష్కారానికి కృషి



నాగోలు: కాలనీలోని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నాగోలు డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ ఓనర్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో కాలనీ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న డ్రైనేజీ, సీసీ రోడ్లు, లైటింగ్, పెండింగ్ పనులు వంటి అంశాలపై చర్చించారు. కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్ చారి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరావు, కాలనీ అడ్వైజర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్లకు నోటీసులు


ప్రసాద్ ఏఈ చాదర్‌ఘాట్

చాదర్‌ఘాట్: ఇటీవల జరిగిన కేబుల్ ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని కేబుల్ ఆపరేటర్లకు నోటీసులు జారీ చేసినట్లు చాదర్‌ఘాట్ విద్యుత్ ఏఈ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఫీట్ల ఎత్తులో కేబుల్ వైర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేబుల్ ఆపరేటర్లు ఎక్కడ కేబుల్స్ వేస్తున్నారో తమకు సమాచారం ఇవ్వాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

హస్తినాపురం: అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. విజయవాడ జాతీయరహదారిపై ఉన్న డైమండ్‌వైన్స్ షాపు వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి (38) గురువారం రాత్రి మృతిచెంది ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

అమెరికాలో ఓల్డ్‌మలక్‌పేట యువకుడి మృతి

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేటకు చెందిన యువకుడు అమెరికాలో మృతి చెందినట్లు ఎంబీటీ నాయకుడు అంజదుల్లాఖాన్ తెలిపారు. ఓల్డ్‌మలక్‌పేటకు చెందిన మహమ్మద్ జహీద్ 2024లో అమెరికాలో చదువుకునేందుకు వెళ్లాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో జహీద్ మృతి చెందినట్లు ఆయన తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

ఎల్‌బీనగర్: మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని తెలంగాణ మున్సిపల్ కార్మిక, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఏసురత్నం కోరారు. కార్మికులకు జీతాలు పెంచాలని శుక్రవారం ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసురత్నం మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.30 వేల చేయాలన్నారు. వచ్చే నెల 2వ తేదీన దసరా ఉన్నందున కార్మికులకు ఈ నెల 26 లోపు జీతాలు చెల్లించాలన్నారు. వేతనాలు పెంచకపోతే ధర్నాలు, రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.


సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్‌రెడ్డి, హరినాథ్‌రావు, మద్దిలేటి, లక్ష్మీ, అండాలు, దయాకర్, శ్రీరాములు, హరిబాబు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి


ఎన్టీఆర్‌నగర్‌లో చిత్రపటానికి నివాళి అర్పిస్తున్ననాయకులు


ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

నాగోలు: ప్రజా ఉద్యమాలకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి సీపీఎం పార్టీ నేత సీతారాం ఏచూరి అని ఆ పార్టీ సరూర్‌నగర్ మండల కార్యదర్శి వెంకన్న అన్నారు. న్యూ నాగోలు డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటీయూ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ లతీఫ్ అధ్యక్షత సీపీఎం నేత, వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి వర్ధంతిని శుక్రవారం సీపీఎం న్యూనాగోలు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సీతారం ఏచూరి సోషలిస్టు సమాజ సాధనకు కృషి చేసే వారని నేటి యువత ఏచూరిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైతన్య, వీరయ్య, చంద్రయ్య, శంకర్, శ్రీను, శ్రీను గౌడ్, వెంకటయ్య, పార్వతలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో..

దిల్‌సుఖ్‌నగర్: లౌకిక విలువల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు దివంగత నేత సీపీఎం పార్టీ నాయకులు సీతారాం ఏచూరి అని ఆ పార్టీ ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శి గోపీనాయక్, సరూర్‌నగర్ సర్కిల్ కార్యవర్గ సభ్యులు కట్ట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐలో చేరి చురుకుగా ఉద్యమాల పోరాటాలు చేసిన నాయకుడు అన్నారు. భారతదేశంలో ఇండియా కూటమి ఏర్పడడానికి సీతారాం ఏచూరి ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమం కళావతి, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

15న జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక

లింగోజిగూడ: రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ బాల, బాలికల జట్టు ఎంపిక ఈ నెల 15వ తేదీన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవికుమార్, సుధాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రారంభమవుతుందని, ఎంపికకు వచ్చే వారు ఆధార్ కార్డు లేదా 10వ తరగతి మెమో తీసుకు రావాలని సూచించారు.బాలబాలికల బరువు 55 కేజీలు మించకుండా ఉండాలని రంగారెడ్డి జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఈ నెల 25 నుంచి 29 నిజామాబాద్ జిల్లా ముప్కల్‌లో జరిగే 35వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా పోటీలలో రంగారెడ్డి జిల్లా తరపున ఆడుతారన్నారు. మరిన్ని వివరాలకు 7661992581, 9000222489 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

శుభాకాంక్షలు

చంపాపేట: ఇటీవల నియమితులైన రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు కుండే గణేష్‌ను శుక్రవారం చంపాపేట డివిజన్ కుమ్మరి బస్తీకి చెందిన బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు సిల్వేరి అనిల్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావును కలిసి ఘనంగా సన్మానించారు.

ట్రై సైకిళ్లు, క్రచ్చర్స్‌కు టెండర్లు

చాదర్‌ఘాట్: దివ్యాంగుల సౌకర్యార్థం ట్రై సైకిళ్లు, క్రచ్చర్స్ (సంకల కర్రలు) టెండర్స్ వేశామని దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.150 ట్రై సైకిళ్లు, 1000 చంక కర్రలు మొత్తం రూ. 18 లక్షలతో టెండర్స్ వేశామని ఈ నెల 16వ తేదీన టెండర్లు ఖరారు అవుతాయన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత

సైదాబాద్: ప్రజలు తమ విలువైన వస్తువల పట్ల అప్రమత్తంగా ఉండాలని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్ సూచించారు. ఇటీవల సైదాబాద్, మాదన్నపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో 54 మంది పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సాంకేతిక సహాయంతో గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. సైదాబాద్ పీఎస్ పరిధిలో 36 మంది, మాదన్నపేట పీఎస్ పరిధిలో 18 మందివిగా గుర్తించారు. శుక్రవారం సైదాబాద్‌లోని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ బాధితులకు వారి సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎంఎస్ ఆనంద్ కుమార్, మాదన్నపేట డీఐ, సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

సైదాబాద్: మిలాద్ ఉన్ నబీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్ సూచించారు. ఈనెల 14న మిలాద్ ఉన్ నబీ వేడుకలు, ర్యాలీలు పురస్కరించుకొని శుక్రవారం సైదాబాద్‌లో ఆయన జోన్ పోలీస్ అధికారులు, వేడుకల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్వాహకులు వేడుకల సమయంలో పోలీసులతో సమన్వయం పాటించాలన్నారు. నిర్దేశిత మార్గం, సమయంలోనే ర్యాలీలు చేపట్టాలన్నారు. ర్యాలీల్లో డీజేలు నిషేధమని, ఎవరూ వాహనాలతో ప్రమాదకర స్టంట్‌లు చేయవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తాగునీరు రోడ్డుపాలు

సైదాబాద్: కొందరి నిర్లక్ష్యంతో నల్లా వచ్చిన రోజు విలువైన తాగునీరంతా రోడ్డు పాలవుతోంది. పలు కాలనీల్లో తమ ఇంటి పరిసరాలు, వాహనాలు శుభ్రం చేయడానికి వాడుతున్నారు. నీరు వచ్చిన రోజు తమ ఇంటిలో సంపు నిండిపోవటాన్ని కూడా కొందరు గుర్తించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో నీరంతా రోడ్లపై పారుతోంది. సైదాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ హౌజింగ్ బోర్డ్ కాలనీలో తరచూ విలువైన నీరు వృథాగా పారుతుంటోంది. సంబంధిత అధికారులు స్పందించి నీటిని వృథా చేస్తున్న వారిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

BEFORE THE HON'BLE XI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE TENALI, TENALI, GUNTUR, ANDHRA PRADESH
O.S No. 4 of 2025

Between:
Vajrala Ram Mohan Rao and 4 Others ...Plaintiffs
And:
Gajula Lakshmi Padma and 12 Others ...Defendants

To
D-10
Vajrala Anuradha @ Bobbili Anuradha, W/o. Bobbili Krishna Mohan, Private Employee, Aged about-48 Yrs, Hindu, R/o. C/o. Vajrala Chandra Sekhar., Flat-102, JSKD Enclave Apartments, Mohan Nagar, Hyderabad, Telangana State -500035.
D-11.
Vajrala Geetha @ Greetha, W/o. Pandya Silesh Private Employee, Aged about-46 Yrs, Hindu, R/o. C/o. Vajrala Chandra Sekhar., Flat-102, JSKD Enclave Apartments, Mohan Nagar, Hyderabad - Telangana State - 500035
D-12.
Vajrala Neeraje @ Neeraja, W/o. R.Rama Sai, Private Employee, Aged about-45 Yrs, Hindu, R/o. C/o. Vajrala Chandra Sekhar., Flat-102, JSKD Enclave Apartments, Mohan Nagar, Hyderabad - Telangana State -500035

SUMMONS

Please take summons that, the above Plaintiffs filed above suit for "Declaration and for recovery of possession of the plaint scheduled Property" and the above matter stands posted to **15-10-2025** for your appearance, therefore you should attend personally or through Advocate on **15-10-2025 at 10.30 am.**, before the honourable Court, if you failed to attend before the Honourable Court the said Suit will be decided in your absence.

Dr. VAJRALA V. L.NARASIMHA RAO,
Advocate
Flat-301, Samruddhi Residency, Tadepalli, Guntur-522501- Cell: **9849455856**

BEFORE THE HON'BLE XI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE TENALI, TENALI, GUNTUR, ANDHRA PRADESH
IA. No. 133 of 2025 IN O.S No. 4 of 2025

Between:
Vajrala Ram Mohan Rao and 4 Others ...Petitioners/Plaintiffs
And:
Gajula Lakshmi Padma and 12 Others ...Respondents/Defendants

To
R-10.
Vajrala Anuradha @ Bobbili Anuradha W/o Bobbili Krishna Mohan, Private Employee, Aged about - 48 Yrs, Hindu, R/o. C/o. Vajrala Chandra Sekhar., Flat-102, JSKD Enclave Apartments, Mohan Nagar, Hyderabad - Telangana State -500035.
R-11.
Vajrala Geetha @ Greetha, W/o. Pandya Silesh, Private Employee, Aged about - 46 Yrs, Hindu, R/o. C/o. Vajrala Chandra Sekhar., Flat-102, JSKD Enclave Apartments, Mohan Nagar, Hyderabad - Telangana State - 500035
R-12.
Vajrala Neeraja @ Neeraja, W/o. R.Rama Sai, Private Employee, Aged about-45 Yrs, Hindu, R/o. C/o. Vajrala Chandra Sekhar., Flat-102, JSKD Enclave Apartments, Mohan Nagar, Hyderabad - Telangana State - 500035

NOTICE

Please take Notice that, the above Petitioners / Plaintiffs filed I.A.133/2025 in OS.No.4/2025, directing the Respondents/ Defendants - 1 to 3, "not to sell the Suit Scheduled Property to any third party pending disposal of the suit by way of Ad-interim Injunction", and the above matter stands posted to **15-10-2025** for your appearance, therefore you should attend personally or through Advocate on **15-10-2025 at 10.30 am.**, before the honourable Court, if you failed to attend before the Honourable Court the said I.A. will be decided in your absence.

Dr. VAJRALA V. L.NARASIMHA RAO,
Advocate
Flat-301, Samruddhi Residency, Tadepalli, Guntur-522501- Cell: **9849455856**